భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ
- కాళేశ్వరంలో అభివృద్ధి పనులపై సమీక్ష

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

మహదేవపూర్ (కాళేశ్వరం), అక్టోబర్ 24: భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం కాళేశ్వరం దేవాలయ కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై దేవదాయ, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి మాట్లాడారు. దేవాలయ అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. గోదావరిలో భక్తులు పుణ్య స్నానాలు చేసి వదిలిన దుస్తులు గోదావరిలో వేయకుండా ప్రత్యేకంగా డ్రమ్ములు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నది ఒడ్డున ఏర్పాటు చేసిన మరుగుదొడ్డి నుంచి వ్యర్థాలు గోదావరిలోకి వదలకుండా చేపట్టనున్న పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి తక్షణమే పనులు ప్రారంభించాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బట్టలు మార్చుకునేందుకు గదులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను సూచించారు. వచ్చే సంవత్సరం జరుగనున్న సరస్వతీ పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని వాహన పార్కింగ్‌కు ప్రైవేట్ స్థలాలను గుర్తించాలన్నారు. 100గదుల సత్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన పనులు నత్తనడకన సాగుతున్నాయని, చాలా ప్రాధాన్యత ఉన్న పనులను వేగవంతం చేయాలన్నారు. గోదావరి ఘాట్ వద్ద భక్తులకు 24 గంటలు నీరు సరఫరా అయ్యేలా పనులు త్వరగా పూర్తి చేయాలని మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పురుషులు, మహిళలకు ప్రత్యేకంగా శాశ్వత ప్రాతిపదికన 20మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలన్నారు. గుండం చెరువును ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి, సుందరీకరణకు ప్రతిపాదనలు అందించాలని సూచించారు. వ్యర్థాల తరలింపునకు ప్రత్యేకంగా ట్రాక్టర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సిరొంచ వెళ్లే గోదావరి వంతెనపై విద్యుత్ దీపాలు ఏర్పాటుకు విద్యుత్‌శాఖ అధికారుల ద్వారా ప్రతిపాదనలు తయారు చేపిస్తామని తెలిపారు. అంతకుముందు ఆలయ అభివృద్ధికి ఇంజినీరింగ్ అధికారులు తయారు చేసిన ప్రతిపాదనలు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదావరి ఘాట్ వద్ద నిర్మించనున్న గదులు, మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలాన్నా పరిశీలించారు. కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, డీపీవో నారాయణరావు, పంచాయతీరాజ్ ఈఈ దిలీప్, ఆలయ ఈవో మారుతి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డీటీ కృష్ణ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

భూపాలపల్లి రూరల్ : ప్రభుత్వ విద్యాలయాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, పల్లె ప్రకృతి వనాలు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, స్వచ్ఛదనం-పచ్చదనం, మొక్కల సంరక్షణ చర్యలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పరిశీలన, తదితర అంశాలపై గురువారం ఆయన మండల ప్రత్యేక అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమం చేపట్టాలని, మండల ప్రత్యేకాధికారులు ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేయాలన్నారు. మెనూ పాటించేలా చూడాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలపై లోపాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. తనిఖీల్లో అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారులు వెంబడి పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేయాలని ఆదేశించారు. మొక్కల సంరక్షణకు ప్రతి శుక్రవారం నీరు పోసే కార్యక్రమం చేపట్టాలని, మండలాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలను పరిశీలించాలన్నారు. ఇంటింటి నుంచి సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డ్‌లో వర్మి కంపోస్ట్ తయారు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పల్లె ప్రకృతి వనాల నిర్వహణ లోపం వల్ల అపరిశుభ్రంగా మారాయన్నారు. కాళేశ్వరం పల్లె ప్రకృతి వనం పిచ్చి మొక్కలతో నిరుపయోగంగా ఉందని, వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

పెద్ద చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 24 : మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం భూపాలపల్లి మండలం పంబాపూర్ భీమ్ ఘన్‌పూర్ పెద్ద చెరువులో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లలను ఎమ్మెల్యే జీఎస్‌ఆర్, రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ఖదీర్ అహ్మద్, జిల్లా ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అవినాశ్ వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి వందశాతం రాయితీపై ప్రభుత్వం ఉచిత చేప పిల్లలు పంపిణీ చేస్తున్నదన్నారు. ఇందులో భాగంగానే పంబాపూర్ భీమ్ ఘనపూర్ పెద్ద చెరువులో సుమారు 50వేల చేపపిల్లలు వదిలినట్లు చెప్పారు. వారంలోపు మరో 6లక్షల చేప పిల్లలను వదులుతామని తెలిపారు.

ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారం

జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ దవాఖానలో ఎంబీబీఎస్ రెండో సంవత్సరం మెడికల్ విద్యార్థులకు ప్రొఫెసర్లు, హెచ్‌వోడీలు, డాక్టర్ల పర్యవేక్షణలో పేషెంట్లకు ట్రీట్‌మెంట్ చేసే విధానం, ఇతర మెలకువలు నేర్చుకునేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎస్‌ఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసువచ్చారు. స్పందించిన ఆయన అన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అవసరమైతే సింగరేణి, డీఎంఎఫ్‌డీ నిధులతో అభివృద్ధి చేసేలా చూస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా లెక్చరల్ హాల్, క్యాంటీన్, స్టేషనరీ, బస్సు సౌకర్యం, వైఫై, సీసీ రోడ్లు తదితర సౌకర్యాలు ప్రభుత్వ పరంగా కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వంద పడకల దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

బుగులోని జాతర చైర్మన్‌గా వెంకటస్వామి

జాతర ఉత్సవ కమిటీ సభ్యులు

రేగొండ, అక్టోబర్ 24 : బుగులోని వేంకటేశ్వరస్వామి జాతర ఉత్సవ కమిటీని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు గురువారం ప్రకటించారు. తిరుమలగిరి శివారు పాండవుల గుట్టలపై ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి రోజ నుంచి ఐదు రోజలపాటు ఉత్సవాలు జరుగుతాయి. ఈ జాతర నిర్వహణకు చైర్మన్‌గా రొంటల వెంకటస్వామి, డైరెక్టర్లుగా వెంకటేశ్వర్లు, మునిగాల పాపారావు, సుంకు జితేందర్, సుంకరి అనిత, చింతల భిక్షపతి, మంద శివ, కడవేని భాస్కర్, కారట్లపెల్లి రాజేందర్‌ను నియమించారు. కమిటీ సభ్యులు, నాయకులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకొని బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు జంగేటి సుధాకర్, నిమ్మల విజేందర్, గంట గోపాల్, గంటుల రమణారెడ్డి, పోనుగంటి వీరబ్రహం, నడిపెల్లి వెంకట్‌రావు, శ్రీనివాస్, చల్ల రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT: HYDERABAD

I.A. No. 01 of 2024
IN
W.P.NO. 14203 OF 2023

Between:
Smt. Billa Jyothy W/o. Late Shyamsundar Reddy. ...Petitioner
AND
01. The State of Telangana, Rep. by its Prl. Secretary, Municipal Administration&U.D.Department, Secretariat, Hyderabad and 9 others. ...Respondents

NOTICE

To
Respondent Nos:
09. Akkati Praneeth Kumar Reddy, S/o. Akkati Samba Reddy, Aged About: 30 years, Occ: Pvt. Employee, R/o. H.No. 17-423, Jawaharnagar Colony, Bhupalpally Mandal & Municipality, Jayashankar Bhupalpally District-506169.
10. Akkati Samba Reddy, S/o. Ram Reddy, Aged About: 58 years, Occ: Business, R/o. H.No. 17-423/A, Jawaharnagar Colony, Bhupalpally Mandal & Municipality, Jayashankar Bhupalpally District-506169.

WHEREAS the above-Named Petitioner have herein filed the above said Writ Petition before the Hon'ble High Court for the State of Telangana, at Hyderabad against the Illegal and unauthorised construction made by the said Respondents land in Sy. No.324, situated at H.No. 17-423/A & 17-423 Jawaharnagar Colony, Bhupalpally, Jayashankar Bhupalpally District, without obtaining any building construction permission from the concern authorities. After hearing of the case, the Hon'ble High Court was pleased to pass an Order in I.A. No. 1 of 2024 in W.P. No. 14203 of 2023 to serve the notice to you (R-09 & R-10) through substitute service, Order dated. 23-10-2024.
PLEASE take notice that the above said Writ Petition stands posted to 12-11-2024 for your appearance before the Hon'ble High Court, at Hyderabad. Hence your attendance is required before the Hon'ble High Court in person or through your Counsel.

// BY ORDER OF THE COURT //
Dated: 23-10-2024
Sd/- VENKATESHWARLU DASARI
Advocate TSHC, Hyderabad.

ఇసుక అక్రమంగా తరలిస్తే క్రిమినల్ కేసులు

చిట్యాల, అక్టోబర్ 24 : మానేరు పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమంగా తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ సంపత్‌రావు హెచ్చరించారు. గురువారం తహసీల్దార్ హేమ, సీఐ మల్లేశ్‌యాదవ్‌తో కలిసి కలికోట, కాల్వపల్లి గ్రామాల శివారులోని మానేరు వాగు పరీవాహక ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా ఇసుక వాడుకోవాలని, వ్యాపారం చేస్తే చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాలకు తప్పనిసరిగా నంబర్ ప్లేట్ బిగించుకోవాలని, డ్రైవర్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పకుండా తీసుకోవాలని లేకపోతే వాహనాలను సీజ్ చేసి మోటార్ వెహికల్ చట్ట ప్రకారం చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్‌కుమార్, ఆర్ఐ రాజు, పోలీస్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరుల యాదిలో రక్తదాన శిబిరం


ఎఎస్పీకి సర్టిఫికెట్ అందిస్తున్న ఎస్పీ శబరీష్

ములుగురూరల్/వెంకటాపురం(నూగూరు), అక్టోబర్ 24 : పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్క్వార్టర్స్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పోలీస్ అధికారులతోపాటు మొత్తం 50మంది రక్తదానం చేయగా ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ వారిని అభినందించి ప్రశంసాపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేసి సమాజానికి వెలకట్టలేని సేవలు అందించారని అన్నారు. వారి త్యాగాలతోనే నేడు ప్రశాంత వాతావరణం నెలకొన్నదని అన్నారు. అదనపు ఎస్పీ సదానందం, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. అలాగే, వెంకటాపురం(నూగూరు) మండలకేంద్రంలో సీఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్సై హరీశ్, చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సాయి, ప్రకాశ్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిద్నెపల్లి పాఠశాలను సందర్శించిన సబ్ కలెక్టర్

కాటారం, అక్టోబర్ 24 : మండలంలోని చిద్నెపల్లి ప్రాథమిక పాఠశాలను సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ గురువారం సందర్శించారు. ఇటీవల పాఠశాల పాత భవనం పైకప్పు కూల్చివేయడంపై పలువురు గ్రామస్తులు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్ నిబంధనలు పాటించకుండా కూల్చివేశారంటూ కలెక్టర్ రాహుల్‌శర్మకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సబ్ కలెక్టర్ పాఠశాలను సందర్శించి తొలగించిన పైకప్పును పరిశీలించారు. ఎంపీడీవో బాబు, ఎంఈవో శ్రీదేవి, చింతకాని స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం శైలజ, ఎంపీవో వీరస్వామితో ఆయన మాట్లాడారు. భవనం స్థితిగతులు, కూల్చివేతకు సంబంధించిన పూర్వాపరాలపై నివేదికను సమర్పించాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి శంకరయ్య, దంతాలపల్లి ఉపాధ్యాయుడు సత్యనారాయణ, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ సుదర్శన్ పాల్గొన్నారు.

పోరాట యోధుడు సాయిబాబా

కృష్ణకాలనీ, అక్టోబర్ 24: మానవహక్కుల నేత, ఆదివాసీ హక్కుల కోసం జీవితాంతం పోరాడిన వ్యక్తి మాజీ ప్రొఫెసర్ సాయిబాబా అని మానవ హక్కుల వేదిక, రాష్ట్ర సహాయ కార్యదర్శి బాదావత్ రాజు అన్నారు. తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ కర్ణాటక సమ్మయ్య, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం సాయిబాబా సంతాప సభ నిర్వహించగా రాజు హాజరై మాట్లాడారు. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పట్టణ కార్యదర్శి, చంద్రగిరి శంకర్, డీటీఎఫ్ జిల్లా నాయకులు చిలువేరు అశోక్, ఎస్ వీరన్న, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సేవానాయక్, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు, రత్నం కిరణ్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

మల్హర్, అక్టోబర్ 24 : మండలంలోని తాడిచర్ల గ్రామానికి చెందిన పర్శవేణి ఓదమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధు గురువారం పరామర్శించారు. అనంతరం ఓదమ్మ చిత్రాపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మండల యూత్ అధ్యక్షుడు జాగిరి హరీశ్, తాడిచర్ల గ్రామ అధ్యక్షుడు అన్నంనేని మధుసూదన్‌రావు, నిఖిల్, రావుల కల్పన, మొగిలి తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్‌కు గురుకుల విద్యార్థిని

చిట్యాల, అక్టోబర్ 24 : మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని శివానీ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్, గురుకులాల సమన్వయ అధికారి గోల్కొండ భిక్షపతి గురువారం తెలిపారు. ఈనెల 20న హనుమకొండలోని జేఎన్‌ఎస్‌లో జరిగిన అండర్ - 17 బాలికల వాలీబాల్ పోటీల్లో జిల్లా తరుపున పాల్గొని గెలుపొందినట్లు చెప్పారు. ఈ నెల 28న పెద్దపెల్లి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో శివానీ పాల్గొననున్నట్లు చెప్పారు. విద్యార్థినిని డీఈవో రాజేందర్, ఎంఈవో కోడపాక రఘుపతి, ఎస్‌జీఎఫ్‌ఐ కార్యదర్శి రమేశ్, పీడీ వెన్నెల, పీఈటీ శారద అభినందించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మొగుళ్లపల్లి, అక్టోబర్ 24 : మండలంలోని అంకుషాపురం-మేదరమేట్ల, ఇప్పలపల్లి, పోతుగల్, కొర్కిశాల గ్రామాల మధ్య రూ.4.79 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు కటంగూరి రాంనర్సింహారెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోలినేని లింగరావు, ఆకుతోట కుమారస్వామి పాల్గొన్నారు.

హాస్టల్‌ను తనిఖీ చేసిన మంత్రి సీతక్క


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి సీతక్క, కలెక్టర్

ములుగురూరల్, అక్టోబర్24 : ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న బీసీ పోస్టు మెట్రిక్ బాలుర హాస్టల్‌ను గురువారం రాత్రి కలెక్టర్ టీఎస్ దివాకరతో కలిసి మంత్రి ధనసరి అనసూయ సీతక్క తనిఖీ చేశారు. హాస్టల్‌లోని వసతులను పరిశీలించి విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి, కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అలాగే జాకారం సోషల్ వెల్ఫేర్ బాలుర గురుకులాన్ని ఎంపీడీవో రామకృష్ణ, ఇంచర్లలోని టీజీటీడబ్ల్యూఆర్ జేసీ గురుకులాన్ని తహసీల్దార్ విజయ్‌భాస్కర్ వేర్వేరుగా సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులు తెలిపిన సమస్యలను నివేదిక రూపంలో శుక్రవారం కలెక్టర్‌కు అందించనున్నట్లు వారు పేర్కొన్నారు.

డిజిటల్ తరహాలో విద్య : మంత్రి సీతక్క

ఏటూరునాగారం : విద్యలో పోటీ పడి ప్రతిభ చాటాలని పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మౌరీ టెక్ సంస్థ సౌజన్యంతో కేటాయించిన పది కంప్యూటర్లను ఆమె పంపిణీ చేశారు. కలెక్టర్ టీఎస్ దివాకర, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, ఎంఈవో మల్లయ్య, హెచ్‌ఎం సాంబశివరావు పాల్గొన్నారు.

గంజాయి విక్రయదారుల అరెస్టు


నిందితుల అరెస్టు చూపుతున్న సీఐ కుమార్

వెంకటాపురం(నూగూరు), అక్టోబర్ 24 : భద్రాచలం ప్రాంతం నుంచి వెంకటాపురం(నూగూరు) మండల పరిధిలో గంజాయిని విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి ఐదు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ బండారి కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన పోలీస్‌స్టేషన్‌లో నిందితుల అరెస్టు చూపి వివరాలను వెల్లడించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలం భూపతిరావు కాలనీకి చెందిన తోకల దుర్గాప్రసాద్, వెంకటాపురం(నూగూరు) మండలం రంగరాజాపురం గ్రామానికి చెందిన సంఖ్య ప్రసాద్‌కుమార్‌తోపాటు నేలారిపేట గ్రామానికి చెందిన గుండమల్ల రోహిత్, మండలకేంద్రానికి చెందిన కుర్సంనీలమణికంఠలు మురికాల గ్రామానికి వెళ్లే దారిలోని పాలెంవాగు ప్రాజెక్టు పాత క్వార్టర్ సమీపంలో పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. వారిని పట్టుకొని సోదా చేయగా రూ.1,27,750 విలువైన 5కిలోల గంజాయి లభ్యమైందన్నారు. మరో వ్యక్తి పరారయ్యాడని, మొత్తం ఐదుగురిపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

దళిత బంధు నిధులు మంజూరు చేయాలి

ఏటూరునాగారం, అక్టోబర్ 24 : రెండో విడుత దళిత బంధు లబ్ధిదారులకు నిధులు విడుదల చేసి వారి ఖాతాల్లో జమ చేయాల దళిత బంధు సాధన సమితి జిల్లా అధ్యక్షుడు కోగిల మహేశ్ కోరారు. మండల కేంద్రంలో గురువారం సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. జిల్లాలో రెండో విడుత నిధుల విడుదల విషయమై ఈనెల 26న నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో మంత్రి సీతక్క స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. లేని పక్షంలో గ్రామగ్రామాన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించి వినతిపత్రం అందజేశారు. డివిజన్ నూతన కమిటీ అధ్యక్షుడిగా కాళ్ల రామకృష్ణను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ రమేశ్, నాయకులు చిన్నికృష్ణ, దర్శనాల సంజీవ, బియ్యం శ్రీను, లాగల రవి, కర్నె ఓంకార్, దేపాక సాయిరాం, ఏటూరునాగారం, వాజేడు, మంగపేట, కన్నాయిగూడెం, వెంకటాపురం మండలాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

అలరించిన గొత్తికోయ నృత్యం

వెంకటాపూర్, అక్టోబర్ 24 : మండలంలోని పాలంపేట గ్రామంలో నిర్వహిస్తున్న వరల్డ్ హెరిటేజ్ క్యాంపెయిన్ పదోరోజు కొనసాగింది. గురువారం ఉదయం యోగా గురువు రాంబాబు ఆధ్వర్యంలో రామప్ప దేవాలయంలో వలంటీర్లకు యోగాసనాలు నేర్పించారు. శిక్షణలో భాగంగా లక్నవరం, మేడారం సందర్శించి సమ్మక్క-సారలమ్మ గొప్పతనాన్ని తెలుసుకున్నారు. అనంతరం ఏటూరునాగారం మండలంలోని చింతల మోరి గొత్తికోయగూడేన్ని సందర్శించి వారి జీవన విధానం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గొత్తికోయలు కొమ్ము కోయ నృత్యంతో వలంటీర్స్‌ను అలరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ సూర్యకిరణ్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ సభ్యులు శ్రీధర్‌రావు శ్రీనివాస్, బాబు, టూరిజంగైడ్స్ పాల్గొన్నారు.

నేడు పీఎల్‌ఆర్ బోనస్ చెల్లింపు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 24: నాన్ ఎగ్జిక్యూటివ్ క్యాడర్ ఉద్యోగులకు పీఎల్‌ఆర్ బోనస్ నేడు (అక్టోబర్ 25న) చెల్లించనున్నట్లు సింగరేణి భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఉపరితల గనుల్లో పనిచేస్తున్న ఉద్యోగులు 240 రోజులు, భూగర్భ గనుల్లో పనిచేస్తున్న ఉద్యోగులు 190 రోజులు హాజరైతే వారికి రూ.93,750 అందజేయనున్నట్లు చెప్పారు. ప్రో రేటా హాజరు ప్రాతిపదికన పీఎల్‌ఆర్ బోనస్ అందుతుందన్నారు. భూపాలపల్లి సింగరేణి ఏరియాలో సుమారు ఐదు వేల మంది ఉద్యోగులకు పీఎల్‌ఆర్ బోనస్ నేడు అందుతుందని ఆయన తెలిపారు.

డయాలసిస్‌కు వెళ్లి వస్తూ బస్సులో మృతి


సాంబయ్య(ఫైల్)

ములుగురూరల్, అక్టోబర్ 24 : డయాలసిస్‌కు వెళ్లి వస్తూ బస్సులో వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. సర్వాపురం గ్రామస్తులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన బండి సాంబయ్య(48) అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ రెండు నెలలుగా హనుమకొండకు ఉదయం బస్సులో వెళ్లి డయాలసిస్ చేయించుకొని తిరిగి సాయంత్రం బస్సులో స్వగ్రామానికి చేరుకునేవాడు. బుధవారం ఉదయం ఎప్పటిలాగే హను మకొండకు వెళ్లి డయాలసిస్ చేయించుకొని బస్సులో వస్తున్న క్రమంలో హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ వద్దకు రాగానే బస్సులో అస్వస్థత కు గురై మృతి చెందాడు. విషయాన్ని బస్సు డ్రైవర్, కండక్టర్ ఆత్మకూర్ పోలీసులకు తెలుపగా బస్సు వద్దకు చేరుకున్న పోలీసులు మృతుడి వద్ద ఉన్న ఆధారాల మేరకు అతని కుమారుడికి సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు అతని మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చారు. కాగా, గురువారం సాంబయ్య అంత్యక్రియలను గ్రామంలో నిర్వహించారు.

వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు


లీకేజీతో వృథాగా పోతున్న నీరు

గణపురం, అక్టోబర్ 24 : మండలకేంద్రం కొత్తపల్లి ప్రధాన రహదారి సమీపంలో రెండు రోజులుగా మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో నీరు వృథాగా పోతున్నది. ప్రధాన పైపులైన్ కావడంతో బుద్దారం, కొండాపురం, సీతారాంపురం, అప్పయ్యపల్లి, తదితర గ్రామాలకు దీని ద్వారానే నీరు వెళ్లాల్సి ఉంటుంది. అధికారులు స్పందించి లీకేజీని అరికట్టి నీరు కలుషితం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

కబడ్డీ సౌత్ జోన్ లెవెల్‌కు విద్యార్థి ఎంపిక

మహదేవపూర్/ మహాముత్తారం, అక్టోబర్ 24 : మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి విష్ణు వర్ధన్ కబడ్డీలో సౌత్ జోన్ లెవల్‌కు ఎంపికైయ్యాడు. స్పోర్ట్స్ కన్వీనర్ డాక్టర్ పోరిక రాజు ఆధ్వర్యంలో ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్ శాతావాహన యూనివర్సిటీ పరిధిలో జరిగిన కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబర్చి తమిళనాడులో ఈ నెల 29 నుంచి జరిగే కబడ్డీ పోటీలో సెలక్షన్ ప్యానెల్‌లో చోటు దక్కింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జన్ను విజయ్‌కుమార్, అధ్యాపకులు విద్యార్థికి శాలువా కప్పి సన్మానించి అభినందించారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు

పలిమెల, అక్టోబర్ 24 : ప్రభుత్వ భూమిని అక్రమిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ సయ్యద్ సర్వర్ హెచ్చరించారు. మండలకేంద్రం శివారులో గ్రామ కంఠం సంబంధించిన ప్రభుత్వ భూమి విస్తీర్ణం 13.31గుంటలు ఉండగా ఆ భూమి వివిధ ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించేందుకు కేటాయించినట్లు తెలిపారు. కాగా, ఈ భూమిలో గురువారం స్థానికులు అక్రమంగా సిమెంట్ పోల్స్ వేస్తుండగా తొలగించినట్లు చెప్పారు. ఎవరైనా భూమిలో అక్రమ కట్టడాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ

కృష్ణకాలనీ, అక్టోబర్ 24: తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన బీమానాధుని సత్యనారాయణను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ఏండ్లుగా చేనేత కార్మికులకు సత్యనారాయణ చేస్తున్న సేవలను గుర్తించి, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడితోపాటు ములుగు జిల్లా ఇన్‌చార్జిగా అదనపు బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడికి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

పారా మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలు పొందాలి

ములుగురూరల్, అక్టోబర్ 24 : ములుగు మెడికల్ కాలేజీ పరిధిలో నిర్వహించే పారా మెడికల్ కోర్సులలో అర్హులైన విద్యార్థులు ప్రవేశాలు పొందాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌లాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఎంటీ, డీఎంఎల్టీ కోర్సులలో ప్రతి కోర్సుకు 30సీట్లు ఉన్నాయని, ఈ నెల 30వ తేదీలోగా ప్రేమ్‌నగర్‌లోని మెడికల్ కాలేజీలో ప్రవేశాలు పొందవచ్చని సూచించారు. హెల్ప్ లైన్ డెస్క్ నంబర్ 7013952246ను సంప్రదించాలని అన్నారు.

పారామెడికల్ కోర్సులకు దరఖాస్తులు

గణపురం : డీఎంఎల్టీ, డీఈసీజీ పారా మెడికల్ కోర్సులకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

6.25లక్షల చేప పిల్లల పంపిణీ

ఏటూరునాగారం, అక్టోబర్ 24 : మండలంలోని 36చెరువుల్లో చేపల పెంపకం చేపట్టేందుకు ఆయా సొసైటీలకు గురువారం బొచ్చే, రవ్వ, బంగారుతీగ రకాలకు చెందిన 6.25లక్షల చేప పిల్లలను మండల పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ చేపల పెంపకంతో ఉపాధి పొందాలని కోరారు. పలు గ్రామాలకు చెందిన సొసైటీ సభ్యులు మత్స్యశాఖ ఫీల్డ్ అసిస్టెంట్ రమేశ్, మత్స్య శాఖ విభాగం సహాయకులు నిహారిక, మౌనిక, డైరెక్టర్ కర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచులు సిద్ధబోయిన రాంబాబు, నాగార్జున పాల్గొన్నారు.

ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న రాజేశ్

ములుగు, అక్టోబర్24(నమస్తేతెలంగాణ) : కాంగ్రెస్ నాయకులు దాడి చేయడంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగిన మల్లంపల్లి గ్రామానికి చెందిన దుమాల రాజేశ్ పరిస్థితి ఇంకా విషమంగా ఉన్నట్లు ఆయన కుటుంబ సభ్యులు గురువారం తెలిపారు. బుధవారం రాత్రి ములుగు ప్రభుత్వ దవాఖానలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం దామెర క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఎన్‌ఎస్‌ఆర్ ప్రైవేట్ దవాఖానలో చేర్పించినట్లు తెలిపారు. ప్రస్తుతం దవాఖానలో చికిత్స పొందుతున్నాడని, మూడు రోజులు గడిస్తే కానీ ఏం చెప్పలేమని వైద్యులు తెలిపారని వివరించారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం తనిఖీ

మంగపేట, అక్టోబర్ 24 : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం సెక్యూరిటీ ఆడిట్‌లో భాగంగా జీసీడీవో రమాదేవి, ఎంఈవో మేనక తనిఖీ చేశారు. బిల్డింగ్ సేఫ్టీ, కిచెన్, స్టోర్, డార్మెంటరీలు, డైనింగ్‌హాల్, బాత్‌రూమ్‌లు, టాయిలెట్స్, అన్ని తగరగతి గదులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడారు. సమస్యలేమైనా ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఫిజికల్, హెల్త్, ఫుడ్ సేఫ్టీ గురించి స్పెషల్ ఆఫీసర్ భాగ్య లక్ష్మికి పలు సూచనలు చేశారు.

కలెక్టరేట్ ఎదుట విద్యార్థుల ధర్నా

ములుగురూరల్, అక్టోబర్ 24 : ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు స్టాలిన్ మాట్లాడుతూ ఫీజు బకాయిల విడుదలపై నాడు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిందని అన్నారు. జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్, నాయకులు రాజ్‌కుమార్, వేణు, సతీశ్, రోహిత్, శిరీష, సౌజన్య పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జీఎస్ చైర్మన్

ములుగురూరల్, అక్టోబర్ 24 : ములుగు గ్రంథాలయ సంస్థ(జీఎస్) చైర్మన్ బానోత్ రవిచందర్ గురువారం కలెక్టర్‌తోపాటు పలువురు అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు చాంద్‌పాషా, మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతిరెడ్డి, నల్లెల్ల భరత్, జయాకర్, అశోక్ ఉన్నారు.

ఐక్య రాజ్య సమితి జెండా ఆవిష్కరణ

ములుగురూరల్, అక్టోబర్ 24 : ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా ఐక్య రాజ్య సమితి దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో ఐక్య రాజ్య సమితి జెండా ప్రదర్శన జరిపినట్లు కలెక్టరేట్ ఏవో తెలిపారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 24వ తేదీని ఐక్యరాజ్య సమితి దినోత్సవంగా పాటిస్తారని, అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జెండాను ప్రదర్శించినట్లు తెలిపారు.

ఫారెస్ట్ ఇన్‌చార్జి రేంజర్‌గా నరేందర్

తాడ్వాయి, అక్టోబర్ 24 : తాడ్వాయి ఫారెస్టు ఇన్‌చార్జి రేంజ్ అధికారిగా గురువారం నరేందర్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న షౌకత్ హుస్సేన్ గత సంవత్సరం క్రితం బదిలీపై వెళ్లగా డిప్యూటీ రేంజ్ అధికారిగా పనిచేస్తున్న కృష్ణవేణికి ఇన్‌చార్జి రేంజర్‌గా బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం కృష్ణవేణి మెడికల్ లీవ్‌లో వెళ్లడంతో ఏటూరునాగారం అటవీశాఖలో సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న నరేందర్‌కు తాడ్వాయి రేంజ్ ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు మృతి

వాజేడు, అక్టోబర్ 24 : తండ్రి మందలించాడని మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు మృతి చెందిట్లు ఎస్సై రుద్రారపు హరీశ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని మండపాక గ్రామానికి చెందిన నల్లబోయిన అరవింద్ (21) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి అరవింద్‌ను తండ్రి బతకయ్య నువ్వు ఇంటిపని ఏం చేయడంలేదని మందలించడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగాడు. గమనించిన తండ్రి ములుగు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్సపొందుతు గురువారం మృతి చెందాడు. మృతుడి తండ్రి బతకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇందిరమ్మ కమిటీలు వేయాలి

కృష్ణకాలనీ, అక్టోబర్ 24 : నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందాలంటే ఇందిరమ్మ కమిటీలను గ్రామ సభల్లోనే వేయాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇందిరమ్మ కమిటీలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ఇప్పటికే ఏర్పాటు చేసిన కమిటీలు రద్దు చేసి, నూతన కమిటీలను గ్రామ సభల ద్వారా వేయాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, VENGALADASU SURESH (New Name), previously called VENGALADAS SURESH (Old Name) S/o Late LAKSHMINARAYANA and R/o H.No. 16-1-558/A, SRR Thota, Kareemabad Road, Warangal Dist., TG., India, and solemnly declare.
NTW-000

LOSS OF PASSPORT
★ I, VAKITI SUDHAKAR S/o VAKITI SAMMAIAH, R/o H.No. 2-4-1421/A/2, Ashoka Colony, Hanumakonda, Hanumakonda Dist. T.G., have lost the Original PASSPORT bearing No. F4150006, while I am travelling in auto from Kazipet to Hanumakonda. If anyone is found, please inform me at the above address.
NTW-443

CHANGE OF NAME
★I, VETURI SRIDHAR (New Name), previously called SREEDHAR V (Old Name) and R/o H.No. 23-6-253/1, Hunter Road, New Shayampet, Kazipet Mandal, Hanumakonda Dist., TG., India, and solemnly declare.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565